# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | నేనూ-చీకటి *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 3. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 5. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 6. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 7. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 8. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 10. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 11. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 12. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 13. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 14. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 15. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 16. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 17. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 18. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 19. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 20. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 21. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 22. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 24. | ఔనా...! *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 25. | చంద్ర కార్టూన్లు | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 26. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | ఐసిసియు *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 28. | వీరవిక్రమార్కము (అను) బొమ్మలు చెప్పిన కథలు | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 80-00 | రు.70-00 |
| 29. | తెలుగు నాటక సాహిత్యం-హాస్యరస పోషణ | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 30. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 31. | కథావాహిని - 2008 | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 32. | అందేవ్ కథలు | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 33. | కథావాహిని - 2009 | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 34. | మా కుటుంబం *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 35. | కోతి రాతలు *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 36. | కథావాహిని - 2010 | 28 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 37. | అగ్నిమాల *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | | రు. 60-00 | రు. 50-00 |
| 38. | మృత్యులోయ *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 39. | మనిషి మరక | అక్కినపల్లి సుబ్బారావు కథలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 41. | ది ఎపిడమిక్ - హెచ్‌వైడి వైరస్ *(నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 40. | కథావాహిని - 2011 | 21 మంది రచయితలు | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 41. | తెలుగు కవుల అపరాధాలు | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 42. | ఒకే ఒక్క మిథునం *(10 కాపీలు)* | శ్రీరమణ | . . . | రు. 400-00 | రు. 300-00 |
| 43. | కపాల దుర్గం *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. TALPA SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/మల్టిసిటీ చెక్/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P. పద్ధతి లేదు.**
DD to be drawn in favour of 'VAHINI BOOK TRUST' payable at 'HYDERABAD'.

వాహిని బుక్‌ట్రస్ట్

సంపుటి : 12
సంచిక : 2
మే : 2012

# రచన
ఇంటింటిపత్రిక

234

పేజీలు : 100
వెల :
` 25/-

ముఖచిత్రం : అద్దంలో చందమామ :: చిత్రకారుడు : చంద్ర



చిరునామా : 1-9-286/2/P; "యద్దనపూడివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044
ఫోన్ : (ఆ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*



సంపాదకీయం..... 5

## కథలు

కథాపీఠం కథ :

కాళరాత్రి - పాలెపు బుచ్చిరాజు 24

చెలగాటం - వేమూరి వేంకటేశ్వరరావు 38

ఆపద - సంపద - వియోగి 43

గురుగులు
- శ్రీమతి కొఠారి వాణీచలపతిరావు 48

ఎకనామిక్సూ! - ఏమిటా లుక్సూ...
- మంత్రవాది మహేశ్వర్ 62

ఆత్మబంధువు - టియస్ఎ కృష్ణమూర్తి 65

హేమ్లాక్ రాంక్స్ - ఎ పుష్పాంజలి 70

సంప్రోక్షణ - మధు చక్రవర్తి 77

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

## సీరియల్ రచనలు

శతృదేవోభవ - వసుంధర 12

రామకాండం
- కవన శర్మ 54

ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 92

అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 95

## శీర్షికలు

ఉత్తరరచన 6

పజిలింగ్ పజిల్–234
నిర్వహణ : సుధామ 8

సాహితీ వైద్యం - వసుంధర 33


వచ్చే సంచికలో .....

**ప్రత్యేకరచన :: అజరామర చిత్రకారుడు దామెర్ల రామారావు : మేడేపల్లి శేషు**


The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమాయత్‌నగర్, హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

*సంపాదకుడు*
**వై.వి.యన్.ఆర్.యన్. తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

**సు**ప్రసిద్ధ నటులు, నాటకప్రయోక్త శ్రీ చాట్ల శ్రీరాములుగారు 20 సంవత్సరాల విరామం తర్వాత 'గో టు హెల్' నాటకానికి దర్శకత్వం వహించిన సందర్భంగా ఏప్రిల్, 25 ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఇంటర్వ్యూ ఇస్తూ 'మన దేశం నుంచి కొన్ని అవలక్షణాలు ఎప్పటికీ పారిపోవు. అవినీతి, అనైతికం, వ్యభిచారం వాటిలో ముఖ్యమైనవి' అంటూ ఒక పిట్టకథను ఉదహరించారు.

***చాణుక్యుణ్ణి ఒక శిష్యుడు అడిగాడట – "గురువర్యా ప్రభుత్వ ఉద్యోగి ఎప్పుడు లంచం తీసుకుంటాడు?" అని.***

***దానికి సమాధానంగా చాణుక్యుడు, "చేప ఎప్పుడు నీరు తాగుతుందో చెప్పగలవా?" అన్నాడట.***

'నా దృష్టిలో ఒక్క అవినీతికే కాదు – మన దగ్గర చాలా విషయాలకు ఈ మాట వర్తిస్తుంది' అని చెప్పారు ఆయన.

రాజా రామ్‌మోహన్ రాయ్ లైబ్రరీ ఫౌండేషన్, కొల్‌కతా వారు ప్రతి ఏటా కొన్ని వందల కోట్ల రూపాయలను దేశంలోని అన్ని రాష్ట్రాల గ్రంథాలయ పరిషత్తులకు అందజేసి ప్రజోపయోగకరమైన పుస్తకాలు వారి ద్వారా కొనిపించి అన్ని గ్రంథాలయాలకూ అందజేస్తుంటారు. తద్వారా గ్రంథకర్తలకు సాయపడుతూనే నిరక్షరాస్యతా నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తున్నారు.

గత ఆరేడేళ్లుగా ఈ పుస్తక కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతూ వస్తోంది. కానీ, ఈ యేడాది రచయితలను కొనుగోలు చేసిన పుస్తకాలను, ఇదివరలోలా హైదరాబాదులో అందజేయడం కాకుండా, నేరుగా ఇరవై తొమ్మిది జిల్లా గ్రంథాలయాలకు అందజేయాలని తాఖీదు ఇవ్వడంతో రచ్చ మొదలైంది. ఎవరైనా ఉన్న ప్రక్రియని మెరుగుపరిస్తే సంతోషిస్తారుగానీ, రాతియుగం నాటి పద్ధతికి తిరుగు ప్రయాణం చేయడంలో సబబు ఏమిటి అన్నది అందరి ఆవేదన! అలా పంపడానికి అందజేసిన చిరునామా 'జిల్లా గ్రంథాలయ సంస్థ, (ఫలాని ఊరు)' అని మాత్రమే ఉంది. ఫోన్ నెంబరు అలభ్యం. ఇలాంటి పరిస్థితిలో పార్శిళ్లు పోస్టలు వారు అందజేయడం ఎలా సాధ్యం? – అందులోనూ ఒక్కో పార్శిలూ పదుల కిలోల బరువుంటాయిగదా! ఇక ట్రాన్స్‌పోర్టు కంపెనీల వారూ, కొరియర్ సంస్థల వారూ ఇలాంటి అసమగ్ర చిరునామాతో అంగీకరించలేదు. అంగీకరించినా అవి చేరాల్సిన గమ్యం చేర్తాయో లేదో ఆ పరమాత్మునికే ఎరుక!

తెలుగు రచయితల పుస్తకాలను ప్రచురణకర్తలు వేయడం మానేసి చాలా ఏళ్లయింది – హాట్‌కేక్‌లుగా అమ్ముడవుతాయను కున్న వాటిని తప్ప! ఆ కారణంగా రచయితలే తమ రచనలు ఒక చోట పడి ఉంటాయన్న తాపత్రయంతో, స్వంత ఖర్చుతో, అచ్చు వేయించుకుంటున్న సంగతి సర్వవిదితమే! పుస్తకాల ధర నిర్ణయించాల్సి వచ్చినప్పుడు పుస్తక విక్రేతలు కోరే యాభై శాతం కమీషన్ దృష్టిలో పెట్టుకోవాల్సి వస్తోంది. తద్వారా పుస్తకాల ధర అనూహ్యంగా ఉంటోందీ రోజుల్లో! దీనివల్ల, పెట్టుబడి లేకుండా, లాభపడుతున్నది పుస్తక విక్రేతలు. ఆ కారణంగా కొనుగోలుదారు అసలు ధర కన్నా ఎక్కువ చెల్లించాల్సి వస్తోంది. పుస్తక విక్రేతలకి యాభై శాతం ఐతే లైబ్రరీ వారికి కొనుగోలు చేసే కాపీల సంఖ్యను బట్టి పది నుండి ముప్ఫయ్ శాతం దాకా ఉంటుంది. సామాన్యంగా ఇరవై ఐదు శాతం – 100 నుండి 200 కాపీలలోపే కొనుగోలు చేస్తారు కాబట్టి!

ఈ కొత్త పద్ధతి ప్రకారం జిల్లాలలో పుస్తకాలు అందజేయడానికయ్యే ఖర్చులు కలుపుకుంటే యాభై శాతం దాటుతోంది. అంటే రాజా రామ్‌మోహన్ రాయ్ లైబ్రరీ ఫౌండేషన్, కొల్‌కతా వారి రచయితలకు సాయం అందించాలనే ప్రాథమిక లక్ష్యం దెబ్బతింటోందన్న మాట! ఇలా జిల్లాల్లో పుస్తకాలు అందజేయడానికీ, వారి నుంచి పుస్తకాలు ముట్టినట్లు రశీదులు పొందడానికీ నానా తిప్పలూ పడాలి రచయితలు, ప్రచురణకర్తలు. ఇందుకు కొంత 'ఖర్చు' కూడా అవుతుందట – దానికి పెట్టబడిన అందమైన పేరు 'ప్రాసెసింగ్ ఎక్స్‌పెన్సెస్'. ఈ 'ఖర్చు' మరో పాతిక శాతం దాకా తేలుతుంది. ఏతావాతా రచయిత సొంత ఖర్చు పెట్టుకుని మరీ పుస్తకాలను ఉచితంగా లైబ్రరీలకు ధారాదత్తం చేసినవారౌతారు. ఆ విధంగా ఇంట్లోని అటకలు మాత్రం ఖాళీ అవుతవి – అంతే! అదీ లాభం!!

అందుకే ఈసారి అందరూ అంత హైరాన పడ్డది. తమ ఆక్రోశాన్ని సదరు అధికారులకు ఉత్తర రూపంలో విన్నవించుకోవడం జరిగింది. అయినా ఫలితం శూన్యం! బ్యూరోక్రాట్‌ల ఇగో ముందు రచయితల గోడు ఏపాటి? కొన్ని వందలమంది రచయితల, ప్రచురణకర్తల ఆక్రోశమే ఈ నెల ఉత్తరరచన!

**234**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

To
The Director of Public Libraries
Afgzulgunj
HYDERABAD - 500 012

Dear Sir :

Sub : Raja Ram Mohun Roy Library Foundation - Supply of Books for the years 2011-2012 - Mode of Supplies - Reg.

Ref : DPL's Letter dated 31-03-2011

* * * *

While appreciating the orders for supply of books under RRRLF Scheme, for the benefit of numerous Authors, contained in the letter cited under reference, we would like to bring the following facts to the notice of your good offices as regards to the mode of supplies evisages therein.

2. The system of supplies contained in the letter under reference was in vogue until six years ago which has resulted in various administrative problems for your good offices as well as to the supplies. Under this system the supplier's bills could not be processed by your good offices until All acknowledgments were received form all the District Libraries. On several instances over 90% of the supplier's bills were not processed for 1-2 years for want of receipt of acknowledgments from District Libraries in spite of efforts made by your good offices for the best reasons known to your good offices. At that stage your good offices had cleared the bills after 1-2 years of supplies made to the extent of acknowledgment received, after obtaining suitable letters from the suppliers.

3. As a result the DPL had convened a meeting with the suppliers to sort out the hurdles involved in the then system. After elaborate deliberations the suppliers voluntarily offered certain increased percentage over and above the normal one so that the supplies will be centralized at Hyderabad. Finally the DPL decided to accept supply of books at centralized point i.e., Hyderabad hence forth subject to the condition that the suppliers, who were given orders for more than two books, will have to supply another 5% of the copies ordered, in the form of books, as complimentary copies. It was welcomed by the suppliers and adhering to it since then. This system has been working well for the past several years.

4. As per the new system of supplies envisaged in the letter cited under reference each supplier has to make 30 sets of Acknowledgment as against one set. Presuming that there are 1000 suppliers the no. of acknowledgments will mount to 12,000. This is an abnormal increase in paper work in the day's Paperless Working system being adopted by the Government. As per the existing practice your good offices has to verify 30 acknowledgments for the District Libraries to whom supplies were sent after receiving the books at one point. With this new system, introduced this year, such verification will now be increased to 30,000 which will not only increase the work load in your good offices abnormally but also result in hardship to the supplier's as well.

5. In this context we would like to bring it your kind notice that the Central Institute of Indian Languages, Mysore who makes bulk purchase nonfiction books (100-200 copies) used to advice the suppliers to send the one copy each to various Universities/Institutes/Libraries through out India by Regd Post and send the original receipts along with the Bills based on which they make payment without resorting the acknowledgments from the recipients. In addition CIIL used to reimburse the Postal Expenses too.

6. Since four years the CIIL resorted to the system of receiving all the ordered books direct at Mysore and then sending them to the parties concerned. *This is just akin to the system prevailing in our State.*

7. It is also pertinent to mention that in the new system the Author's have to invariably incur

considerable addition expenditure. Example :

A book costing Rs.40-00 is given order to supply 157 copies to 30 Libraries has to incur Rs.1000-00 towards Regd Post expenses, which is the cheapest mode of supply.

| | | |
|---|---|---|
| 157 copies @ Rs.40/- | .. | Rs.6,280-00 |
| Less 25% | .. | Rs.1,570-00 |
| Net payable | .. | Rs.4710-00 |
| Less Regd Post charge | .. | Rs.1000-00 |
| Final Amount received by Author | | **Rs. 3,710-00 (i.e.,) around 50% of the cost of the Book.** |

**This amounts to supplying the books under RRRLF Scheme at 50% discount as against official discount of 25%.**

8. The RRRLF Scheme was envisaged to give financial support to the Authors thereby to increase the literacy in the country. Accordingly RRRLF is providing huge funds to all the Sate Govt's around the country. With the new system introduced in the letter under reference the primary object of RRRLF stands defeated apart from hardship to the Author's.

9. It is also relevant to bring it your notice that 5% extra books are to be supplied in the new system of supplies apart from making supplies to 30 Libraries around the State. The extra percentage came into existence for adopting the centralized receipt of the books at Hyderabad. This is additional burden to the Author's for whom more that two books were approved for supply which is unfair and unjust.

10. In the light of the above we humbly request your good offices to reconsider the new system of supplies and resort to one of the following alternatives :

(a) To revert to the exiting system of receiving supplies centrally at Hyderabad, keeping in view the fact that even a Central Govt Institution has adopted the System introduced by the DPL of Govt of AP, which is a pride.

(b) To stick to the new system while allowing the supplier's to submit the Bills along with Original Receipts issued by Postal Authorities/Transport Agencies/Courier Services and basing on them to approve the Bills **without insisting receipt of Acknowledgements from 30 Libraries** on behalf of the DPL in the prescribed format.

(c) In case any of the above alternatives are not agreed to, the 5% extra discount in the form of Books to be withdrawn as the same was agreed to for Centralized Supply of books at Hyderabad.

11. In case alternatives (a) or (b) is agreed to we will be extending our further cooperation to supply the books in 30 Boxes, along with 30 sets of Acknowledgements, as per the distribution list indicated in the present order dt 31-03-2012.

12. If there are any practical difficulties like non availability of adequate storage place at Hyderabad, the Central receipt points could be increased to three viz., Hyderabad, Vijayawada and Kadapa so that the supplier's from the respective regions can execute the orders at respective centre's without much hardship. *Alternatively,* all the suplier's could be divided into different groups depending upon their City/Town and given specified dates for Centralized supplies at Hyderabad so that the supplies received can be sent to the respective Dist Libraries immediately without waiting for receipt of books from all suppliers. This will resolve the storage place, if any.

Soliciting favourable consideration and orders on the subject matter.

On hearing a positive reply we will make supplies within a week.

Thanking you,

Very truly yours

(*Signed and sent by several Authors, Publishers and Book Sellers*)

Copy to the Chairman, A P Grandhalaya Parishad, State Central Library, Afzulgunj, Hyderabad-12

Copy to the Secretary, Education, Govt of Andhra Pradesh, A P Secretariat, Hyderabad

Copy to the Director, RRRLF, Block DD-34, Section-I, Salt Lake City, Kolkata - 700 064 (WB)

# కాళరాత్రి

> అహం సమస్యల మేడలకు పునాది.
> సుఖశాంతుల మేడలకు చెద.
> – వసుంధర

**భా**ద్రపదమాసం వినాయక చవితికి వారాంతం సెలవులు కలిసొచ్చిన కారణంగా, ఏజన్సీ ప్రాంతంలో పనిచేసే ప్రభుత్వాధికారులూ, సెలవులు పెట్టీ, దుకాణాలు కట్టిపెట్టీ, అయిన వాళ్ళని చూడాలనీ, ఆత్మీయుల్ని కలవాలనీ సొంత ఊళ్ళకి ప్రయాణాలు కట్టారు. చింతపల్లి, లంబసింగి వంటి అటవీప్రాంతాల్లో, వెనుకబడిన ప్రజల బ్రతుకుల్ని బాగుచేయాలని ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాల్లో పనిచేస్తున్నవాళ్ళు కొందరు అలా నర్సీపట్నం చేరుకునేసరికి సాయంత్రమైంది.

బస్సుస్టాండుకొచ్చి వాకబు చేస్తే ఇక మిగిలింది ఆఖరి తుని నైటు హాల్టు బస్సని తేలింది. వచ్చిన వాళ్ళందరూ ఉస్సురంటూ, 'టీ' దుకాణంపాకలో బెంచీలమీద సెటిలయ్యారు.

ఈ బస్సుకిది ఆ రోజుకి ఆఖరి ట్రిప్పు కావడంతో, దానిష్టం వచ్చినప్పుడు వచ్చి, ఏ సగం రాత్రికో ప్రయాణీకుల్ని తుని చేరుస్తుంది.

పుండుమీది కారంలా 'టీ' కొట్టు అప్పారావు మరొక శుభవార్త చెప్పాడు. ఆ బస్సు ముందు ట్రిప్పులోనే రిపేరు కొచ్చిందట. ఆఖరి ట్రిప్పు అనుమానమే!

అప్పటికే చీకటి పడడంతో చాలా దుకాణాలు కట్టేసి ఉన్నాయి. ఆకాశం మేఘావృతమై చిన్న చిన్న జల్లులు పడుతున్నాయి. చిరు చలిగా ఉంది.

అటువంటి సమయంలోనే అప్పారావు వేడి వేడి పకోడీలు, 'టీ'లతో ప్రయాణీకుల్ని ఆదుకుని, తాను నాలుగు డబ్బులు చేసుకుంటాడు. అందుకే ఆఖరి బస్సు వెళ్ళేవరకూ ఆ తాటాకు పాకలోనే ఉంటాడు. మొదట్లో, ఆఖరి బస్సుకి జనం ఆట్టే ఉండరనిపించినా, రానురాను పది పదిహేనుమందిదాకా పోగయ్యారు.

వారిలో కొంచెం నాగరికులయిన, శ్రీకిరణ్, అతని నౌకరు చెంచుబాబు, రామకృష్ణ, అతని భార్య జానకి, డాక్టరు సుబ్బారావు, మాలిని అనే ఒక ప్రభుత్వాధికారి భార్యా ఉన్నారు. ఆమె వెంట భర్త లేదు. ఇంకా అయిదారుగురి దాకా ప్రాంతీయులు, ఆడా మగా ఉన్నారు. అంతమంది ఆ రాత్రి ప్రయాణం చేయడానికి ఎవరి కారణాలు వారికున్నాయి. అక్కడున్న నాగరికులంతా వివిధ ప్రాంతాల నుంచి వచ్చినవారైనా, గత కొన్నేళ్ళుగా ఏజన్సీలోనే నివాసం ఉండడం మూలాన అందరికీ ఇంతో అంతో పరిచయం ఉంది.

శ్రీకిరణ్ డబ్బున్నవాడు. ఎస్టేటు యజమాని. వ్యాపారస్తుడు. అసలాయనది బెజవాడ. అయినా చాలా ఏళ్ళుగా ఏజన్సీలోనే ఉంటున్నాడు. అతనితో ఉన్న చెంచుబాబు అతనికి నమ్మిన బంటు. రామకృష్ణ రివెన్యూ అధికారి. అతను, మాలిని భర్త సత్యమూర్తి క్రింద పనిచేస్తాడు. డాక్టరు చిన్న వైద్యశాల నడుపుతున్నాడు. మిగిలినవారంతా వివిధ వృత్తులకి సంబంధించినవారు.

వచ్చిన దగ్గర నుంచి గమనిస్తోంది మాలిని. శ్రీకిరణ్ కడుపు నొప్పితో కాబోలు బాధపడుతున్నాడు. ఉండుండీ నులిచుట్టుకుపోయి, ఊపిరి బిగపట్టి, అటూ, ఇటూ కదుల్తూ, నానా అవస్థ పడుతున్నాడు. నౌకరు వెనకాలే తిరుగుతూ, తశ్శాంతి కోసం ఏదో ఒకటి చేస్తున్నాడు. ఆఖరికి యజమాని బాధ చూడలేక, కొందరిని బ్రతిమాలి, ఒక బెంచీ ఖాళీ చేయించి, అతన్ని దానిమీద పడుకోబెట్టాడు.

మిగిలినవారంతా ఏదో పిచ్చాపాటీ మాట్లాడుకుంటున్నారు. రామకృష్ణ వెళ్ళి శ్రీకిరణ్‌తో కొంచెంసేపు కబుర్లు చెప్పాడు. ఆ అవకాశాన్ని వృధా చేయకుండా డాక్టరు సుబ్బారావు జానకితో సరస సంభాషణ కలిపాడు.

ఇంతలో పెద్ద రొద చేసుకుంటూ బస్సు వచ్చింది. అందరూ బిలబిల మంటూ లోపలికి ఎగబ్రాకారు.

ముందుభాగంలో ముగ్గురు కూర్చునే సీటు మాత్రం ఖాళీగా ఉంచి, దానిమీద శ్రీకిరణ్‌ని పడుకోబెట్టారు పేషంటు కనుక.

✪ ✪ ✪

అప్పారావు 'టీ' కొట్టు కట్టేశాడు.

బస్సు తిరిగి బయల్దేరేసరికి రాత్రి పది గంటలయింది.

దారిలో బలిఘట్టంలో, వర్షం పడుతున్నా లెక్కచేయకుండా గొడుగులేసుకుని నిలబడ్డ ఇద్దరు ప్రయాణీకులు బస్సు నాపుజేసి ఎక్కారు.

ఒడిదుడుకుల రోడ్డు మీద బస్సు సాగిపోతోంది. బాయపురెడ్డిపాలెం బ్రిడ్జి దాటేసరికల్లా, ఉరుములు మెరుపులతో, వర్షం ఉధృతం అయింది.

బస్సులో కూర్చున్న ఒక ముసిలాయన, "డైవోరుగోరూ! సిటంసేపు బస్సునాపు జేయండి" అని అరిచాడు.

సడన్ బ్రేకుతో బస్సాగడంతో, నిద్రలో జోగుతున్నవారితో సహా అందరూ అటు చూశారు. అతను కంగారుగా బస్సు దిగి

టాపుమీదికెక్కి, బస్తా ఒకటి మోసుకొచ్చి, లోపల సీట్ల మధ్యలో కూరాడు.

"సింతపండు బాబూ! తడిసిపోద్ది. రేపు తుని సంతలో అమ్ము కోవాల" అన్నాడు జాలిగా.

అంతరాయానికి విసుక్కుంటూ, డ్రైవరు మళ్ళీ బస్సు నడప సాగాడు. అప్పటికే సగం తడిసిన చింతపండు వాసన బస్సుని కమ్మేసింది.

శ్రీకిరణ్‌కి బాధ ఎక్కువైనట్టుంది. మెలికలు తిరిగి పోతు న్నాడు. బయల్దేరినప్పటికంటే ఇప్పుడు బాగా నలిగిపోయినట్టు కనిపిస్తున్నాడు. నిస్సహాయుడై అటే చూస్తున్న చెంచుబాబుని చూస్తే కూడా జాలేసింది మాలినికి.

నెమ్మదిగా వచ్చి, అతని ప్రక్కన కూర్చుని మాట కలిపింది.

"మీ అయ్యగారు చాలా బాధపడుతున్నట్టున్నారు. పాపం! ఇటువంటి పరిస్థితిలో ప్రయాణం ఎందుకు పెట్టుకున్నట్టు?"

"బయల్దేరినప్పుడేంలేదమ్మా! మధ్యలో పట్టుకుందీ మాయ రోగం. అయినా అయ్యగారింకా ఏజన్సీలో ఉండదల్చుకో లేదండి. ఉన్నదంతా అమ్మేసి బెజవాడకని బయల్దేరారు. అక్కడే ఏదో వ్యాపారంలో స్థిరపడాలని ఆరి కోరిక"

"అదేమిటి? ఇక్కడ వారి భార్యా, పిల్లలూ... .."

"ఆ! ఆ కుటుంబం, పిల్లలూ అయ్యగారికి పర్మనెంటు కాదమ్మా! గత పదిహేనేళ్ళుగా ఏజన్సీలో మకాం ఉండడంతో, వయసులో ఉన్నప్పుడు, 'కోనసింగి' అనే అడివిమనిషి నొకదాన్ని చేరదీశారు. ఇక్కడున్నంత కాలం పోషించారు. అంతేకాని ఆ మనిషిని తనతో బెజవాడ తీసికెళ్ళాలనే కోరిక ఆయన కెప్పుడూ లేదు. బెజవాడలోనే ఏదో పెద్దింటిపిల్లని చేసుకుంటారాయన. వయసుంటే మాత్రం బంగారు పిచ్చికని ఎవరైనా ఇట్టే ఎగరేసుకు పోతారు. ఆయనకేం తక్కువని?"

"అంతేనా? ఇంతకాలం ఆయనతో జీవించి, ఆయనకి సేవలు చేసి, పిల్లల్ని కన్న ఆ మనిషి ఆయనకేమీ కాదా?"

"అయితే మాత్రం? ఆయన దానికేమి తక్కువ చేశారని? ఉంటున్న బంగ్లా ఇచ్చేశారు. జీవితాంతం తినడానికి సరిపడ ఆస్థి ఇచ్చారు. ఇంకేం కావాలి? అంత వైభోగం అనుభవించ డానికి ఆది ఏనాడో పుణ్యం చేసుకుని ఉండాలి"

అదేదో అతి సామాన్యమైన విషయం అన్నట్టు చెప్పుకు పోతున్న చెంచుబాబు మాటలకి ఆశ్చర్యంతో పాటు ఆలోచనలో పడింది మాలిని.

బాధతో 'అబ్బా!' అంటూ మూలిగాడు శ్రీకిరణ్.

చెంచుబాబు డాక్టరు సుబ్బారావు దగ్గరకెళ్ళి ఒకసారి చూడ మని అర్థించాడు.

జానకితో కులాసా కబుర్లు చెబుతున్న అతను కొంచెం విసు క్కుంటూనే, మెడిసిన్ చెస్టుతో వెళ్ళి, శ్రీకిరణ్‌ని పరీక్షచేసి, ఏవో మందులిచ్చి వచ్చాడు.

ఈలోగా అసూయతో నిండిన హృదయంతో రామకృష్ణ లేచివెళ్ళి ఆయన సీటు నాక్రమించాడు.

డాక్టరు వెనక సీటులో స్థిరపడ్డాడు. సమయం చూసుకుని డాక్టరు ప్రక్కన చేరడానికి తహతహ లాడుతోంది జానకి హృద యం.

✪ ✪ ✪

స్త్రీ పురుష సంబంధాల గురించి ఆలోచనలో పడింది మాలిని.

జానకీ రామకృష్ణల దాంపత్యం గురించి ఆమె చింతపల్లిలో చాలా విని ఉంది. నిప్పు లేకుండా పొగ రాదంటారు. దానిలో ఎంతోకొంత నిజం లేకుండా పోదు. ఈ త్రిభుజంలో డాక్టరు మూడో భుజం అని తెలిసినా, జానకి అంత బాహాటంగా, భయరహితంగా ప్రవర్తించగలదని మాలిని ఊహించలేదు. రామకృష్ణ దగ్గరగా ఉన్నప్పుడు ఆమె ముఖం మాడ్చుకోవడం, డాక్టరుతో కలివిడిగా కబుర్లు చెప్పడం ఆమె గమనిస్తూనే ఉంది.

ఈ మనుషులిలా ఎందుకు ప్రవర్తిస్తారో అంతుపట్టలేదు మాలినికి. ఉన్నట్టుండి, సత్యమూర్తి మదిలో మెదిలాడు.

సత్యమూర్తికీ, తనకీ వివాహమై ఇరవై ఏళ్ళవుతోంది. తనేమో సంపన్నుల ఇంటి బిడ్డ. పుట్టిందీ, పెరిగిందీ హైద్రాబాదులో. బాగా చదువుకుంది. సత్సంప్రదాయపు విలువలు తెలిసింది. సత్యమూర్తి, పల్లెటూరి వాడైనా తెలివైనవాడు. పై చదువులు చదువుకుని, పరీక్షలు పాసై, ఉన్నస్థాయి ప్రభుత్వోద్యోగి అయ్యాడు. ఆ కారణంగా తను అతనికి భార్య అయింది. అతనెంతో మంచివాడు. నిష్కపటి. తనని ఎంతో ముద్దుగా చూసుకుంటాడు. చాలా ప్రేమిస్తాడు. తనంటే ప్రాణం పెడ్తాడు. అందుకే అతనెక్కడుంటే అదే తన లోకమని, అతను ఉద్యోగరీత్యా నివాసముండే ఏజన్సీకి వచ్చేసింది. లేకపోతే ఏ ఆడపిల్ల హైద్రాబాదు వదిలి చింతపల్లిలో ఉండడానికి ఇష్టపడుతుంది?

చింతపల్లిలో సత్యమూర్తే పెద్ద అంతస్థూ, హోదాగల ఆఫీసరు. కాబట్టి తనకీ సంఘంలో ఎంతో గౌరవం లభించేది. ఎక్కడి కెళ్ళినా తనకి ప్రత్యేకమైన స్థానం ఉండేది. ఇన్నాళ్ళయినా పిల్లలు కలగలేదన్న లోపం తప్ప తనకేలోటూ రానీయలేదు సత్యమూర్తి.

కానీ ఇరవై ఏళ్ళ సమయం కాలగతిలో తక్కువేమీ కాదు. అది వారిద్దరి మధ్యా కొంత దూరాన్ని సృష్టించింది. జీవితం ఒక రొటీను అయిపోయిన తరవాత కూడా మొదట్లోలాగే ఉండా

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

పాలెపు బుచ్చిరాజు

# చెలగాటం

*"డేడీ, స్టో?రీ,?.ఈc?ఈc"*

అనగా అనగా ఒక రాజ్యాన్ని ఒక రాజు పాలించేవాడు. ఆ రాజు పేరు నాకు తెలియదు. అయినా అతని పేరుతో మనకి అంతగా పని లేదు. ఈ కథ భారతదేశంలో మహాభారత కాలంలోనో, మొగల్ సామ్రాజ్యపు రోజుల్లోనో జరిగుండొచ్చు. లేదా, ప్రపంచంలో మరెక్కడయినా, మరెప్పుడయినా జరిగుం డొచ్చు. నన్నడిగితే ఆ విషయం కూడ మనకి అనవసరమే!

మా తాతమ్మ మా అమ్మకి ఈ కథ చెప్పినప్పుడు ఈ పేరు లేని రాజు మరెవ్వరో కాదు, వాళ్ల ఊరు మునసబు కర్కోటకుడు గారే అని మా అమ్మ ఊహించిందిట.

ఈ కథ నేను తిరగ చెప్పినప్పుడు మా పెద్దమ్మాయి ఈ కథ కచ్చితంగా రోమన్ సామ్రాజ్యపు కథ అయిఉంటుందని ఊహిం చింది.

మా ఇంట్లో ఆడజనం, ఆబాలగోపాలం నా కంటె తెలివయిన వారని నేనెప్పుడో ఒప్పేసుకున్నాను కనుక ఇది కర్కోటకుడి కథ అయినా అయుండవచ్చు, రోమన్ సామ్రాజ్యపు కథ అయినా కావచ్చు – లేక ఈ కాలపు కథ అయినా నేను ఆశ్చర్యపోను.

మన రాజు కర్కోటకుడే కాకుండా చాదస్తపు వాడు కూడాను!

తను పట్టుకున్న కుందేలుకి మూడే కాళ్లు అనే రకం. కుక్క తోకని తిన్నగా అయేవరకు సాపు చేస్తానంటాడు. పోనీ ఎవడి వెర్రి వాడికి ఆనందం అని సర్దుకుపోదామా అంటే వీలయ్యే పనా? అంతా తను అనుకున్న పద్ధతిలోనే జరగాలని మంకు పట్టు పట్టేవాడు. ఈ పప్పులు పెళ్లాం దగ్గర, కూతురు దగ్గర ఉడికేవి కావు కానీ, నోరు, వాయి లేని ప్రజల దగ్గర ఉడికేవి.

ఒక రోజు అకస్మాత్తుగా ఈ రాజు బుర్రలో ఒక ఊహ మెరిసింది. లేడికి లేచిందే పయనం అన్నట్లు స్థపతులనీ, మేస్త్రీలనీ, వడ్రంగులనీ పిలిపించేడు. తన మనస్సులో ఉన్న ఊహని వాళ్లకి చెప్పేడు.

వాళ్లు అదెంత సేపు, చిటికెల మీద పని అన్నారు.

మన రాజు మనసు పడుతూన్నది క్రీడారంగాన్ని పోలిన బహిరంగ న్యాయస్థానం. ఈ న్యాయస్థానంలోకి విచారణకి వచ్చే "కేసు"లు "కేపిటల్" కేసులు మాత్రమే! అంటే మరణ శిక్షకి అర్హమయిన కేసులనే ఇక్కడ విచారించి, తీర్పు చెప్పి, శిక్షని విధించి, ప్రజల సమక్షంలో ఈ న్యాయస్థానంలోనే శిక్ష అమలు పరుస్తారు.

ఇదేమీ ఆషామాషీ వ్యవహారం కాదు కదా! అందుకని రాజుగారే స్వయంగా తీర్పు చెప్పి, శిక్ష విధించి, ఆ శిక్షని ఆయన సమక్షంలోనే అమలు జరిపిస్తారు.

"ఓస్ ఇంతేనా కథ! ఇందులో విశేషం ఏమిటి?" అని కొట్టి పారేయగల సమర్థులు మీరని నాకు తెలుసు. కాదనను! మీ వరకూ ఎందుకు? ఇంతవరకూ కథ విన్న మా చిన్నమ్మాయి, "ఇంక చాల్లే, నాన్నా. ఈ కథ ఏమీ బాగా లేదు. చీమ–నల్లి కథ చెప్పెయ్" అంది.

అందరిలాగా వ్యాజ్యం విని, ఉరిశిక్ష విధించటమో, వదలి పెట్టెయ్యటమో చేసేసి, చేతులు దులిపేసుకునే వ్యక్తి అయితే ఈ కర్కోటక రాజుగారి కథ మనం ఇప్పుడు చెప్పుకోము కదా!

ప్రజల సమక్షంలో శిక్షని అమలు చేసే పద్ధతి ప్రవేశపెట్ట టానికి ఒకటి కంటె ఎక్కువే కారణాలు ఉన్నాయి.

ఒకటి, ఏ శిక్షనైనా రద్దు చెయ్యవచ్చు కాని అమలు జరిగి పోయిన మరణశిక్షని వెనక్కి తీసుకోలేము కదా! అస్త్రాలలో బ్రహ్మాస్త్రం ఎలాంటిదో శిక్షలలో మరణ శిక్ష అలాంటిది. కనుక న్యాయస్థానంలో తీర్పు అయిపోయి, శిక్ష పడిపోయిన తరువాత తన ప్రాణం రక్షించుకోటానికి దోషికి రాజుగారు ఒక్క ఆఖరు అవకాశం ఇస్తారు. అదీ ప్రజల ఎదుట!

రెండవ కారణం – తప్పులు చేస్తే వాటి పర్యవసానం ప్రజలకి గుర్తుచెయ్యటం.

మూడవది, ప్రజలని వినోద పరచటం కోసం!

పిల్లికి చెలగాటం, ఎలుకకి ప్రాణ సంకటంలా తయారయిన ఇటువంటి పరిస్థితిని కల్పించి, దానిని చూసి ఆనందించే మనస్త త్వాన్ని మనస్తత్వశాస్త్రజ్ఞులు 'సెడిస్టిక్ పెరసనాలిటీ డిసార్డర్' అంటారు. లేకపోతే ఏమిటి చెప్పండి? దేశంలో సమస్యలే లేవా

(మిగతా భాగం పత్రికలో చదవండి)

వేమూరి వెంకటేశ్వర రావు




**మా**నవ సమాజంలో మధ్యతరగతి – ఆచారాల, సంప్రదాయాల మహాగజం. సామాన్యుడు దాన్ని అదుపు చెయ్యడానికి – జ్ఞానం, పరిజ్ఞానం అనే నేత్రాలుంటే చాలు – కంటిచూపే ఆ మహాగజానికి అంకుశం. కానీ మన సమాజంలో అధిక సంఖ్యాకులు జ్ఞానవిజ్ఞానపరంగా అంధులు. వారు అవగాహనకు స్పర్శ చాలనుకునే అమాయకులు. తమ స్పందనలు మహాగజాన్ని మదగజాన్ని చేయగా – వారు దాని పాదాల కింద నలిగిపోవడం జరుగుతున్న చరిత్ర. వారినా ప్రమాదం గురించి హెచ్చరించి, వారిలో అవగాహన పెంచి, నేత్రాంకుశాల్ని అందజేయగల సాధనాల్లో కథ ఒకటి. అలాంటి కథలు వ్రాయడం అందరికీ సాధ్యం కాదు. వజ్రాన్ని వజ్రంతోనే కోయాలన్నట్లు – మహాగజం అదుపుకి మరో మహాగజం కావాలి. శ్రీ పి.ఎస్. నారాయణను కథాదిగ్గజంగా పరిచయం చేస్తాయి ఇటీవల 'పి.ఎస్. నారాయణ కథలు' పేరిట వెలువడిన కథా సంపుటాలు.

ప్రస్తుతం అట్టడుగు వర్గాలవారు కూడా చదువుకి ఆంగ్ల మాధ్యమాన్ని ఆశ్రయిస్తున్నారు. అన్ని వర్గాలవారూ ఆంగ్ల సాహిత్యంపై మొగ్గు చూపుతున్నారు. రసవత్తరమైన కథకి భాషాభేదం ఉండదని భావించడం ప్రాజ్ఞతగా భావించినా – సాహిత్యం సమాజాన్ని ప్రతిబింబిస్తుందన్న విషయం మర్చిపోకూడదు. మన సాహిత్యం చదవనివారు భౌతికంగా ఇక్కడే ఉన్నా మానసికంగా మన సమాజానికి దూరమౌతారు. చెరపట్టబడ్డ తెలుగుతనాన్ని వెనక్కి తెచ్చుకునేందుకు సహకరించేవి కథా వారధులు. స్పందనలు వాటి నిర్మాణానికి ఉడతాభక్తి.

అట్టమీద కాలకేశం. అట్టచివర నరకేశం. నలుపుకీ తెలుపుకీ మధ్య జీవన పరిణామానికి సూచికగా లోపలి కథలు. త్యాగం, స్వార్థం, అనుబంధం, అనుమానం, అసహాయం, సంప్రదాయం, వంచన, వ్యసనం, మూఢనమ్మకం, మానవత్వం, మార్పు, పురుషాధిక్యం, ప్రతీకారం, ద్రోహం, మమకారం, స్వాభిమానం – కథాంశాలు. వీటిలో పాత్రలన్నీ మన మధ్య మసిలేవి. సన్నివేశాలు మనకి తెలిసినవి. మనోవిశ్లేషణ మనకు తెలిసీ తెలియనిది. కొసమెరుపుల షాకులు ఊహకందనివి. ఊహకందినా కథలన్నీ చదివిస్తాయి. అర్థమౌతాయి. వినూత్నంగా అనిపిస్తాయి. చదివేక – ఆ పాత్రల, సన్నివేశాల విశ్వరూప దర్శనానికి దివ్యనేత్రం లభించిన అనుభూతి కలుగుతుంది. వీటి గురించీ, రచయిత గురించీ మల్లాది వెంకట కృష్ణమూర్తి చేసిన అర్థవంతమైన పరిచయం అట్టచివర లభించి – పాఠకుల్ని పుస్తకం తెరవడానికి ఆత్రపరుస్తుంది.

2009-10 మధ్యలో వచ్చిన నాలుగు సంపుటాల్లో మాకు లభ్యమైన మూడు సంపుటాలపై ఉడతాభక్తిగా మా స్పందన ఇక్కడ. అది మరెందరినో పుస్తకం వైపు మళ్లించాలని ఆశ.

**స్వప్నం రాల్చిన అమృతం** (మొదటి సంపుటం) :

ఇందులో మొత్తం కథలు 16. వీటిని దత్తప్రసాద్ పరమాత్ముని 'నారాయణీయం'గా పరిచయం చేసిన తీరు గొప్పగా ఉంది. వీటిలో – సాయంకాలపు ఎండ కటువైన మాటల్లా చాచి కొడుతుంది. మంచులో తడిసిన మట్టిరోడ్డు చచ్చిన శవంలా పడిఉంటుంది. కౌరవులు పాండవులం అనుకుంటారు. గ్లాసుల్లో మందు జాలిలా ఆవిరౌతుంది. కొందరు భొళుక్కుమని ఏడిస్తే, కొందరు గాజుగ్లాసులు పగిలినట్లుగా గొల్లుమని నవ్వుతారు. కాఫీ 'కాసిని' పోస్తారు. చీరకు 'గాత్రమే' అంటారు. ఒకరు భర్త పోతే – ఆ విషయాన్ని, 'భోజనం ఎందుకు చెయ్యలేదూ అంటే ఆకలి లేదు' అన్నంత తేలికగా చెబుతారు. ఒకరు – చిన్న ముళ్లకంపను తీసివేసే ప్రయత్నంలో పెద్ద తేనెతుట్టనే కదిలించివేస్తారు. అందమైన అమ్మాయి సన్నగా పొడుగ్గా పందిరిపైకి పాకిన లతలా ఉంటుంది. రాబోయేది అమావాస్యలే అన్నట్లు ఆకాశంలో నక్షత్రాలు విర్రవీగుతాయి. ఆకలికి రాని ఏడుపు ఆత్మీయతకి వస్తుంది. 'కట్టుకుపోయినంత ఆస్తి ఉన్నది' అంటే, "చూసి చూసి ఖర్చుపెడితే అది కట్టుకుపోయినంతే' అనేవారుంటారు.

ఈ కథల తీరుకి మచ్చుగా **ఆమె తీర్పు**ని పరిశీలిద్దాం. రవీంద్రకి డబ్బే ప్రధానం. భార్య సునీత మనసు పట్టించుకోక గర్భస్రావాన్ని సూచించాడు. లేకపోతే విడాకులన్నాడు. ఆమె విడాకులకి ఒప్పుకోలేదు, గర్భస్రావం చేయించుకోలేదు కానీ ప్రమాదవశాత్తూ గర్భస్రావమైంది. అతడామెను అభినందించి కాపురానికి రమ్మన్నాడు. ఆమె విడాకుల పత్రం మీద సంతకం పెట్టడం కథకి ముగింపు. ఇలాంటి కథ సాహితీవైద్యం ఆరంభించిన కొత్తలో 'రచన'లో ఒకటి ఎన్నిక చేశాం. అందులో కూతురు పుడితే వదిలేస్తానంటాడు భర్త. తనకి కొడుకే పుట్టినా కూతురు పుట్టిందని అబద్ధమాడి భర్తని వదుల్చుకుంటుంది భార్య. కొసమెరుపుతో ఈ తరహా షాక్ ట్రీట్మెంటునిచ్చే కథలు చాలా ఉన్నాయి ఈ సంపుటిలో. ఇంకా పరుల స్వార్థాన్ని భరించి తను మాత్రం త్యాగాన్నే నమ్ముకున్న **వదిన**, ముందరి కాళ్లకు బంధమేసే **స్కాండ్రల్**, మాతృత్వకాంక్షతో భర్తని వదిలి జీవితాన్ని కుక్కలు చింపిన విస్తరి చేసుకున్న **రెక్కల గూడు**, ఇల్లాలినే వెలయాలి – వెలయాలినే ఇల్లాలిగా చూపిన **చీకటి పువ్వు**, వేశ్య అబద్ధం – విటుడిలో మానవత్వాన్ని మేల్కొల్పితే **స్వప్నం రాల్చిన అమృతం**, మంచికో చెడుకో తన సిద్ధాంతాల్ని గాఢంగానమ్మిన స్వాభిమాన **సంపన్నుడు**, తల్లితో సంపర్కమున్న వెంకటాచలంపై ప్రతీకారం తీర్చుకున్న పదేళ్ల **పిడుగు**, మమకారానికి పురుషాహంకారం దిద్దిన **అమృత తిలకం** – పాఠకుణ్ణి వెంటాడే అద్భుతాలు. **చిన్న కోరిక** చిన్న చతురోక్తిని సాగదీసినట్లూ, **ఆశ్రయం**లో కథని సందేశం మింగేసినట్లూ, **స్వేచ్ఛ** కథనం వినూత్నమైనా ముగింపులో స్పష్టత అవసరమనీ అనిపించవచ్చు కానీ కథనం అన్నింటా గొప్పది.

మిగతా రచనల దృష్ట్యా **తరాలు-అంతరాలు** మాత్రం పేలవంగా అనిపించింది.

కథల్లో వర్ణనలు వర్ణనాతీతం. మచ్చుకి సావిత్రి ఇంట్లో వాళ్ల పాత్రల పరిచయం, సావిత్రి (పే 37), కోటీలు వర్ణన (పే 43); సత్యం రాకకు వివిధ పాత్రల స్పందనలు (పే 47). ప్రతి కథలోనూ వాతావరణం కళ్లకి కడుతుంది. మచ్చుకి ఆశ్రయంలో – 'రోడ్డుకు అవతల పక్కగా ఓ పూరిల్లు. అందులో చిన్న హోటలు. దానిముందు బొగ్గుల కుంపటిమీద ఇడ్లీలు ఉడుకుతున్న వాసన. చెక్క బెంచీమీద ఇద్దరు కూర్చొని కబుర్లు చెప్పుకుంటూ టీ తాగుతున్నారు. పక్కగా సిగరెట్టు బంకు... రోడ్డుకు అవతల మరి కొన్ని ఇళ్లు... రెండు కొట్లు...'.

ఈ సంపుటిలో అడుగడుగునా అలరించే కొన్ని వ్యాఖ్యలు :

*'పేరుకు తంగవేలే కానీ తెలుగు మాటలే కాదు, తెలుగు బూతు లన్నీ వచ్చు';*

*'అసలే పెద్ద కళ్లు. ఆపైన సన్నగా పెట్టుకున్న కాటుక. ఆయన మాటలకు అవి కొద్దిగా విశాలమైనాయి';*

*వధువుని 'తిరస్కరించడానికే తప్ప జాతకం ఇంకెందుకూ పనికిరాదు';*

*'ఉద్యోగం దొరక్కముందే తన మెడకు ఆమె డోలయి కూర్చోవటం కూడా జరిగిపోయింది';*

*'మొదటిసారిగా ఆయన చేతిలో తను చెంపదెబ్బలు తిన్నది ఇంటిలో బూజు సరిగ్గా దులపనందుకే';*

*'ఆమె నుదుట ఎర్రని కుంకుమబొట్టు. అదే తన ప్రతిబింబం';*
*'వెలుగు నుంచి చీకటిలోకి వెళ్లాలంటే భయపడాలి. చీకటిలోనుంచి చీకటిలోకి వెళ్లటానికి వెరపు దేనికి';*

*'ఒకనాటి ఆయనలోని పొగరును, అహం భావాన్ని ఈనాటి చేతకానితనం దీనత్వపు దుప్పటిలో చుట్టివేసింది'.*

ఇలా దుప్పట్లో చుట్టివేసే పోలికలు తరచుగా కనిపిస్తాయి కథల్లో.

దంతావధానికి (దంతధావనానికి పే-51), ఘొల్లుమన్న (గొల్లు మన్న పే-80), మనషే (మనిషే పే-170), నిర్వివివాదాంశం (నిర్వివాదాంశం పే-172) వంటి అచ్చుతప్పులు క్షమార్హం.

**నిన్నటికి వీడ్కోలు** (మూడవ సంపుటం) **:**

ఇందులో మొత్తం కథలు పదహారు. వీటిని కాకాని చక్రపాణి 'ఆత్మీయం'గా పరిచయం చేసిన తీరు విస్తృతంగానూ, గొప్పగానూ ఉంది. ఐతే ఇందులో కథల నిడివి నేటి పత్రికలకి ఎక్కువౌతుందన్న వారి అభిప్రాయాన్ని ఈ సంపుటిలో ప్రచురితమైన ఈ శతాబ్దపు కథలే సవాలు చేస్తాయి. చదివించే గుణం కథకి ప్రధానమనీ, ఈ కథలకది ఉన్నదనీ వారితో అంగీకరించవచ్చు కానీ – చదివించలేని కథ నిష్ప్రయోజనమూ, కొరగానిదీ అనడం సమంజసంగా తోచదు. అలనాటి బుచ్చిబాబు, గోపీచంద్‌ల రచనలన్నీ చదివించేవే అన లేము. చివరికి మల్లాది రామకృష్ణశాస్త్రిగారివీ, శ్రీపాదవారివీ కొన్ని కథలు అంతే! అధ్యయనం చేస్తే వారి కథలు – చదివించే కథలను




మూడు కథాసంపుటుల రచయిత

**పి. ఎస్. నారాయణ**

*ఒక్కో సంపుటి – పేజీలు : 200 :: వెల : రు.100/-*
*ప్రతులకు : పి.ఎస్. నారాయణ, 8-3-168/20/బి/7, సిద్ధార్థ నగర్ (నార్త్), హైదరాబాదు – 500 038*

మించి ఆనందకరం, ప్రయోజనాత్మకం కదా!

ఈ సంపుటిలోనూ కథాంశాలు వినూత్నం. వీటిలో భార్య నాగు మణి ఐతే – ఆమె భర్త ఒక నాగుపామయి ఆమెను మణిలా పెట్టుకొని ఇతరుల్ని ఆడిస్తాడు. దుఃఖాన్ని చూడలేని సూర్యుడు మబ్బు తునకను అడ్డు పెట్టుకుంటాడు. తమ భర్తలంత తెలివితక్కువవాళ్లు ఈ ప్రపం చంలో ఎవ్వరూ ఉండరనుకునే గృహిణులుంటారు. కాంపౌండ్‌లోని పిచ్చి మొక్కలనన్నింటినీ నల్ల దుప్పటిలో కప్పేస్తుంది చీకటి. కొందరు ఆకాశవీధుల్లో నడుస్తుంటే అందంగా ఉంటుంది, మరికొందరు భూమ్మీద ఉంటేనే అందంగా ఉంటుంది. కొందరు అంటించిన నిప్పు ఆరిపోగూడదన్నట్లుగా – మాటకి మాట అంటారు. మొగుడు

చచ్చాడూ అంటే కళ్లు తడవకపోగా ఒళ్లంతా పులకరించే భార్యలుంటారు. నా దగ్గిరకు ఎవ్వరూ రావద్దు అన్నట్లుగా ఆస్పత్రి మంచం చుట్టూ దడిలా కట్టేసిన భరించలేని కంపుంటుంది. మడత పెట్టిన కాగితాన్ని - అందుకునే నెత్తురు లేని వేళ్లుంటాయి.

ఈ కథల తీరుకి మచ్చుగా **ఆకుపచ్చని ఆశ**ని పరిశీలిద్దాం. భార్యని వదిలి వెళ్లినా ఆమెకు నెలనెలా మనియార్డరు అందే ఏర్పాటు చేశాడు వెంకట్రామయ్య. ఉన్నట్లుండి మనియార్డరు ఆగిపోతే - 'మొదటి నెల ఏదైనా ఇబ్బంది వచ్చిందేమోలే అనుకున్నదామె. రెండో నెల ఆయన ఆరోగ్యం ఎలా ఉన్నదో అని ఆతురత జెందింది. మూడో నెల పదేపదే చేతి గాజుల్నీ, తలలో పూలనీ తడిమి చూసుకుంటూ, ముఖాన ఉన్న రూపాయంత బొట్టునూ తరచూ సరిదిద్దుకో సాగింది'. అప్పుడామె కూతురు సావిత్రి తండ్రి ఆచూకీ తెలుసుకుందుకు వెళ్లింది. ఆయన పోయాడనీ, ఆ విషయం చెప్పడానికొచ్చిన మిత్రుడు - ఆమె ముఖాన బొట్టు చూసి చెప్పలేకపోయాడనీ తెలుసుకుంది. 'పుట్టినప్పట్నించీ చూస్తున్న ఆ రంగురంగుల తల్లి బొమ్మమీద తానుమాత్రం ఎలా తెల్లరంగు పూయగలదు' అనుకుని మనియార్డరు ఏర్పాటు కొనసాగే ఏర్పాటు చేస్తుంది. కథారంభంలో పరిసరాలు, కథ మధ్యలో పల్లెటూరి ఇల్లు వర్ణించిన తీరు పరిశీలనాత్మకం. కథాంశం, పరిష్కారం, ముగింపు, కథకి పేరు విభిన్నం. ఇంకా - భర్త అనుమానిస్తే తన్ను తాను కురూపిగా మార్చుకున్న నాగుమణి విలాపానికి **కాలే వెన్నెల**, అక్రమ సంబంధానికి వారసత్వంగా **ఎరుపెక్కిన చీకటి**, మామాకోడళ్ల అనుబంధం హోరుని శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిలా వినిపించిన **నడుస్తున్న సముద్రం**, ఆడదానికి అయిదోతనమే ముఖ్యమైతే **ఆకుపచ్చని ఆశ**, స్త్రీవ్యామోహంలో పతనమౌతున్న చంద్రశేఖరానికి మెత్తని చెప్పుదెబ్బగా **ఆత్మజ్ఞానం**, దంపతులు వృద్ధులైనా దాంపత్యానికి వృద్ధాప్యం లేదనే **సాయంకాలం**, బాధ్యతలు పట్టని త్రాగుబోతు చావుకి అయినవాళ్ల స్పందనగా **ప్రక్షాళన**, అబ్బాయికింకా పెళ్లెందుకు కుదరలేదో **ఆలోచించండి**, బ్రతుకే వేదన ఐనా - అంత్యక్రియలే సాధనగా భావించిన ఓ అభాగ్యురాలి **అంతరంగం** - పాఠకుణ్ణి వెంటాడే అద్భుతాలు. కథనం గొప్పగా ఉన్న వాటిలో **పాతపులి-కొత్త మనిషి** కథాంశం పేలవం; ఊహించని సన్నివేశాలతో తమాషాగా అనిపించే లోతైన ప్రయోజనాత్మక రచన **నరే... నాకేమిటి లాభం** కాస్త పొడిగించి క్రైమ్ కథలా వ్రాస్తే మరింత రసవత్తరం; **స్నేహం**లో స్త్రీపురుషుల మధ్య ప్రతిపాదించిన పవిత్రత - ఏకాంతంలో సులభసాధ్యమా అన్నది వివాదాస్పదం. **చెట్టు నీడ** కథనం సాధారణం. **తప్పేవిటి?**లో కథకంటే సందేశానికి ప్రాధాన్యం. కథలు వేరైనా లారీడ్రైవర్ పాత్ర, పులి పోలిక మొదటి సంపుటంలోలాగే ఉన్నాయి.

వర్ణనలు ఈ సంపుటికి మరింత ప్రత్యేకం. నాగుమణి (పే-23, 31), డ్రైవర్ కళ్లు-పెదవులు- ముఖం-జుట్టు (పే-38), జగదాంబ ఇల్లు-ఆమె (పే-43,44), వాన రాకడ (పే-164) - వర్ణించిన తీరు ప్రతిభావంతం. టోపీ కొనుగోలు కంటిన్యుయేషన్ (పే-24), లేచిపోవడాన్ని చెప్పిన తీరు (పే-93) గమనార్హం.

ఈ సంపుటిలో అలరించే కొన్ని వ్యాఖ్యలు:

*'కొబ్బరి పచ్చడిలా నూరి తుంగలో తొక్కితేసరి!';*

*'ఆయన మాటల్ని త్రాసులో పెట్టి, డబ్బుతో తూచి తెలుసుకోవాలన్నట్లుగా జీతమెంత ఉంటుందండీ అన్నాను';*

*'మంచంలో పడి ఉండే రోగం శరీరానికి తగ్గి - నోటికీ కంటికీ వచ్చింది. తను కనబడితే చాలు కళ్లు కత్తులయి చీల్చేస్తూంటాయి, నోరు మూతపడకుండా ఇష్టం వచ్చినట్లు వాగుతూనే ఉంటుంది';*

*'స్నేహం మనకు ఎల్లప్పుడూ ఆనందాన్ని కలిగిస్తూ ఉంటుంది. ప్రేమ అప్పుడప్పుడూ మనస్సుల్ని గాయపరుస్తూంటుంది'.*

సాంత్వన (స్వాంతన పే-124); ఒడుగు (వడుగు పే-145); స్మశానం (శ్మశానం పే-163) వంటి అచ్చుతప్పులు క్షమార్హం.

**రేపటి సూర్యోదయం** (నాల్గవ సంపుటం) **:**

ఇందులో మొత్తం కథలు పదిహేను. ఈ సంపుటిని 'ఆసాంతం అసావేరి'గా పరిచయం చేసిన గోవిందరాజు చక్రధర్ - రచయితని 'పాత కొత్త కథకుల వారధిగా, ఏ శిలనుంచి ఎలాంటి శిల్పం చెక్కవచ్చునో బాగా తెలిసిన 'కథాశిల్పిగా' సోదాహరణంగా నిరూపించారు.

ఈ సంపుటిలో కథాంశాలూ వినూత్నం, విభిన్నం. వీటిలో - మూర్ఖుడు కూతురి పేగులతో ఆడుకుంటాడు. కొన్ని మేడ మెట్లని ఎర్రటి రక్తమంత జుగుప్సగా చూసేవారుంటారు. రానన్నవారికి కారిచ్చి సంకెళ్లు వేసేవారుంటారు.

ఈ కథల తీరుకి మచ్చుగా **నిన్నటి మెరుపు-రేపటి నక్షత్రం**ని పరిశీలిద్దాం. ఈ కథలో రాక్షసిలాంటి ఓ మారుటి తల్లి. ఆమె బారినుంచి తను తప్పించుకోలేక, కూతుర్ని తప్పించలేని కన్నతండ్రి (పే-183, పేరా 8-9). ఆ నరకం నుంచి ఎలాగో తప్పించుకుని స్వర్గసుఖాలు అనుభవిస్తున్న కూతురికి తటస్థపడింది శకుంతల. సవతి తండ్రి, సవతి చెల్లి చేతుల్లో అష్టకష్టాలు పడుతున్న శకుంతలకి తన కథ చెప్పి ప్రబోధిస్తుంది. కానీ శకుంతల స్వసుఖం కోసం తల్లిని ఆ రాక్షసుల మధ్య వదలనన్నాక - ఆమెది త్యాగమనీ, తనది స్వార్థమనీ గ్రహిస్తుందామె. ఈ సమస్యకి ఇతరులు చూడని కొత్త కోణాన్నీ, ఎన్నో వాస్తవాల్నీ పరిశీలనాత్మకంగా ప్రదర్శించిన గొప్ప కథ. రచయితకు హేట్సాఫ్. కొసమెరుపుతో ఈ తరహా షాక్ ట్రీట్‌మెంటునిచ్చే కథలు చాలా ఉన్నాయి ఈ సంపుటిలో.

కూతురి పదుపుకూడుతో భార్యని పవిత్రంగా ఉంచాలనుకునే నీచుడి అంతంతో **రేపటి సూర్యోదయం**, ఇదా దాంపత్యం అనిపింపజేసే ఉత్తరాలతో **అది పీటముడి**, దంపతుల సరస విరస సహజ చతుర భాషణలే 'శ్రీపాద'మంత రసమయ కథగా **మల్లెలు మధుర క్షణాలు**, మొగుడూ పెళ్లాల్లో ఎవరు పట్టుకున్నా నీడ ఇద్దరికీ వస్తుందనే **గొడుగు నీడ**, వజ్రాన్ని వజ్రంలా నమ్మకానికి **నమ్మకం**, సెంటిమెంటల్ షాక్‌తో పతనానికి చికిత్స చేసిన **పునీత**, కూతురి పెళ్లికి **ఎంచుకున్న దారి**గా తండ్రి పెళ్లి - పాఠకుణ్ణి వెంటాడే

అద్భుతాలు. **పోస్ట్‌మార్టమ్**లో అంశం పాతది, ఆవేశం కథని మింగే సింది. చక్కని కొసమెరుపు కథ **చిలిపి కిరణం** – రామచంద్రం కూతురి పెళ్లితో మొదలు కావడంవల్ల – ఆ విషయమేమైందీ అన్న కుతూహలం మిగిలిపోయినా – వధువు ఎన్నికలో కొడుకు గొంతెమ్మ కోరికల్ని తలిదండ్రులు కూడా నిరసించడం ప్రగతి భావన. **అంతస్సు**లో పౌరోహిత్యాన్ని శాస్త్రి ఇష్టపడ్డం సందేశాత్మకం –అభినందనీయం, అందుకామోదించిన శారద నిష్పక్షం సందేహాస్ప దం. **ఒక్కమాట**లో కథకి అవసరంలేని కలకత్తా విశేషాల్ని కథన చాతురి ఇముడ్చుకుంది. **మనోదృశ్యం**లో అక్కాచెల్లెళ్ల ప్రేమలో చిక్కుబడిన కన్నప్రేమ వినూత్న కథాంశం. సస్పెన్సు ఊహకందినా కథనం బాగుంది. **అనుబంధం** మొదటి సంపుటంలో 'వదిన' లాంటి కథ. రెండింటిలోనూ తమ్ముడు వ్యక్తిత్వంలేని అవకాశవాది, వదిన త్యాగమూర్తి. భార్య తప్పుల బాధ్యత భర్తదేనని రచయిత కూడా మూర్తిని నిరసిస్తే బాగుండేది. 'ఆ క్షణంలో అతడు భార్య రాజ్యలక్ష్మి అనే మనిషి ఉనికినే సంపూర్ణంగా మరిచిపోయాడు' అన్న ఆఖరి వాక్యం చదివినప్పుడు ఆ పని ముందెప్పుడో చేయాల్సిందని పాఠకు లకి అనిపించడం సహజం. **పచ్చని ఆకులు రెండు**లో నేటి దాంప త్యాల వాస్తవీకరణ ప్రతిభావంతం. సందేశం, కథనం, ముగింపు సాధారణం.

కథల్లో వర్ణనలు ముందరి సంపుటాలకి తీసిపోనివి. ప్రస్తుతం వాడుక తగ్గిన *'వీరంగం వెయ్యడం'* లాంటి ప్రయోగాలు గమనార్హం. భర్త చావుకి భార్య విలాపం (పే–152 పేరా 4), రమాకాంతరావు తన మౌనానికిచ్చిన సంజాయిషీ (పే–157 పేరా 4), గుర్తులు నోటికొచ్చినట్లు హడావుడిగా చెప్పడం (పే–164 పేరా 9) – రచయిత పరిశీలనకూ, భావప్రకటనా సౌలభ్యానికీ నిదర్శనం.

ఈ సంపుటిలో అలరించే కొన్ని వ్యాఖ్యలు :

*'మనిషికీ మనిషికీ నడుమ ఆప్యాయత – కొన్ని విషయాల్లో సామ్యం ఉంటేనే పెరుగుతుందేమో';*

*'డబ్బున్న అహంతో ఎవరు ఎవరి మాట వినకపోయినా ముందు మీకు కనబడేవి విడాకుల కాగితాలయితే, మాకు వినబడేవి వివాహ సమయంలో బ్రహ్మగారు ఉచ్చరించిన పవిత్రమైన మంత్రాలే'.*

ఎగర్తించి (ఎదిరించి పే–195) వంటి అచ్చుతప్పులు క్షమార్హం.

అట్టలకి కుమార్ అలంకరణ, ముద్రణకి ఆకృతి ఆఫ్‌సెట్ ప్రింటర్స్, సాహితీ ప్రముఖుల పరిచయాలు, రచయిత నా మాట – సంపుటాలకి లోపలి రచనలంత ఔన్నత్యాన్నీ ఆపాదించాయి. అన్నీ రసభరితం, ధర సరసం. మనసుని కలచినా, దొలిచినా, ముసిముసిగా నవ్వించినా కథలన్నీ మన సమాజాన్ని ప్రతిబింబించేవే!

కథని ప్రేమించేవారికీ, సమాజాభ్యుదయాన్ని కాంక్షించేవారికీ వీటిని చదవడం కర్తవ్యం. వీటిని అంకితంగా పొందిన రచయిత తలిదండ్రులు, అక్క–బావలు, అర్ధాంగి ధన్యులు. రచయిత పి.ఎస్. నారాయణకి అభివందనాలు!

**– వసుంధర**



# ADVANCE BOOKING OPENED

**భారతీయ చలనచిత్ర చరిత్రలో తొలిసారిగా ఒక చిత్ర నిర్మాణం గురించి రచయిత, దర్శకుడు చేసిన 'హోమ్‌వర్క్' విశ్వరూపాన్నీ, నిర్మాణ కార్యక్రమాల్నీ సమగ్రంగా ప్రతిబింబించిన విశిష్ట గ్రంథరాజం!!**




సైజు : 1/4 డెమీ
పేజీలు : 472
(48 పేజీలలో ఆర్ట్ పేపర్ మీద వర్ణచిత్రాలు)

వెల :
₹ 800/- :: $100
మాత్రమే!

## మచ్చుకి కొన్ని ప్రత్యేకతలూ - లాభాలూ!

❖ రచయిత ముందు రాసిన స్క్రిప్ట్ సినిమా చిత్రీకరణ పూర్తయే సరికి మార్పులు చేర్పులు చేసుకోవడం సహజం. అసలు సిసలు స్క్రిప్ట్ చదివి ఆనందించే అవకాశం!

❖ భారత చలనచిత్ర రంగంలో సత్యజిత్ రే తర్వాత సినిమా చిత్రీకరణ కోసం సమగ్ర వివరాలతో సచిత్రంగా 'స్టోరీబోర్డ్'ను స్వహస్తాలతో తయారుచేసుకోవడం ఒకే ఒక్క బాపుగారికే స్వంతం! దాదాపు 300 పేజీల 'స్టోరీబోర్డ్' సొంతం చేసుకునే అదృష్టం!

❖ స్పెషల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ లాంటి మాటలను వినడమే! ఇప్పుడు వాటిని రూపొందించడానికి దర్శకుని కృషి గురించి తెలియజెప్పే వివరాలు తెలుసుకునే సౌలభ్యం!

❖ హనుమంతుడు ఆకాశంలో ఎగరడాన్ని ఎలా చిత్రీకరిస్తారు? కుశ లవులు చెట్టు ఊడలు పట్టుకుని అడవిలో ఎలా ఊగుతారు? సీతారాముల అయోధ్యా నగర ప్రవేశాన్ని ఎలా చిత్రీకరిస్తారు? - ఇలాంటి ఎన్నో సందేహాలకి 'అస్త్రోపదేశం - స్టోరీబోర్డ్', వర్ణచిత్రాలు సమాధానాలు చెప్తాయి!

❖ రచయిత తొలిగా రాసిన పాటలు సినిమాలో చాలా సందర్భాల్లో పూర్తిగా ఉండవు. 'పూర్తి' పాటల సాహిత్యం చదువుకునే భాగ్యం!

❖ కొన్ని సన్నివేశాలు చిత్రీకరణ జరుపుకున్నా అవి నిడివిలాంటి అనేకానేక కారణాలవల్ల విడుదలయిన చిత్రంలో కనబడవు. అవన్నీ దర్శించే గొప్ప అవకాశం!

❖ సినిమా సెట్స్ కోసం, గ్రాఫిక్స్ కోసం చిత్రకారుడు శ్రీ సురేష్ రూపొందించిన చిత్రాలు, శిల్పరూపాలు మరో ఆకర్షణ!

❖ యుద్ధ సన్నివేశాల చిత్రీకరణకు దర్శకుని ఊహాకల్పన ; యానిమేషన్, గ్రాఫిక్స్ వారికి ఇచ్చిన సూచనలు, సలహాలు, సవరణలు ఏమిటన్నది తెలుసుకోగలగడం!

❖ షూటింగ్ సన్నివేశాల రంగుల చిత్రాలు ఎన్నో! చిత్రంలో కనిపించని నటీనటుల హావభావాల అపురూప వర్ణచిత్రాలు!

❖ శ్రీరామ పాత్రధారి బాలకృష్ణగారి విభిన్న నవరస హావభావాల వర్ణచిత్రాలు మరీ ప్రత్యేకం!

❖ అపురూప దృశ్యకావ్యం 'శ్రీరామరాజ్యం' చిత్ర నిర్మాణ రథసారథి శ్రీ యలమంచిలి సాయిబాబుగారి నిర్మాణతకు దర్పణం!

❖ బాపు రమణల సినీ విశ్వరూపానికి ప్రతిబింబం!

చిత్ర రచయిత శ్రీ ముళ్లపూడి వెంకటరమణగారి ప్రథమ వర్ధంతి, 'శ్రీరామరాజ్యం' శతదినోత్సవం ఫిబ్రవరి 24, 2012న కావడం కాకతాళీయం! అదే రోజున 'శ్రీరామరాజ్యం :: స్క్రిప్టు - స్టోరీబోర్డ్' గ్రంథం విడుదలయింది.

*ప్రతి అభిమానీ స్వంతం చేసుకోవాల్సిన అపురూప గ్రంథం ఇది!*
*ఈ గ్రంథం స్వంతంచేసుకోదలచుకున్నవారు*
*ఎడ్వాన్స్ బుకింగ్ చేసుకోవాల్సిందే! తప్పదు!*

**ముఖ్యగమనిక :**

తొలి విడత ప్రింటయిన కాపీలు అయిపోయినవి.
మలి విడత ప్రింట్ అవుతున్న కాపీలు
కావల్సిన వారి కోసమే ఈ ప్రకటన!

*ఇది వాహిని బుక్ ట్రస్ట్ వారి 101వ ప్రచురణ!*

కాపీ ఒక్కంటికీ రు.800/- చొప్పున ఎమ్.ఓ/మల్టిసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి, రిజిష్టరు పోస్టులో పంపడం జరుగుతుంది.
V.P.P. పద్ధతి లేదు.
Cheque / DD to be drawn in favour of 'VAHINI BOOK TRUST' payable at 'HYDERABAD'

వాహిని బుక్‌ట్రస్ట్

**Ph : 040 - 2707 1500**
**e mail : rachanavahini@gmail.com**
*Mailing Address:*
***VAHINI BOOK TRUST***
***1-9-286/2/P, Vidyanagar***
***Hyderabad - 500 044***